‘గడప గడప’ సమస్యలు పరిష్కారం

- ప్రత్యేక చొరవ చూపుతున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి
- నిధులు విరివిగా మంజూరవుతున్న వైనం
- శరవేగంగా సాగుతున్న అభివృద్ధి పనులు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



హుసేనాపురంలో కొత్తగా నిర్మించిన సీసీ రోడ్డు



రామకృష్ణాపురంలో కొత్తగా వేసిన సీసీ రోడ్డు



ప్యాపిలి ఎస్సీ కాలనీలో నిర్మించిన డ్రైనేజీ కాలువ

ప్యాపిలి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతోన్న ‘గడప గడపకు మన ప్రభుత్వం’ కార్యక్రమం సత్ఫలితాలనిస్తోంది. ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలో గడప గడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోవడంతో పాటు వాటిని పరిష్కరించాలన్నది ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఆ దిశగా చేపట్టిన కార్యక్రమంలో ప్రజల సమస్యలు గుర్తించిన ప్రజాప్రతినిధులు, అధికారులు పరిష్కార చర్యలు చేపడుతున్నారు. డోన్ ఎమ్మెల్యే, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యాక్రమంలో భాగంగా విస్తృతంగా పర్యటిస్తున్నారు. అదేవిధంగా ఆయా మండలాల్లో ప్రజాప్రతినిధులు పర్యటిస్తూ సమస్యలు గుర్తించి పరిష్కార చర్యలు చేపడుతున్నారు. ప్యాపిలి మండలంలోని నేరేడుచెర్ల, కలచట్ల, ఓబులదేవరపల్లి, వెంగళాంపల్లి తదితర గ్రామాల్లో మంత్రి బుగ్గన స్వయంగా పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అదేవిధంగా జెడ్పీటీసీ సభ్యులు బోరెడ్డి శ్రీరామిరెడ్డి, ఎంపీపీ గోకుల్ లక్ష్మితో పాటు వైఎస్సార్‌సీపీ మండల స్థాయి నాయకులు సైతం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటూ ప్రజలతో మమేకం అవుతున్నారు. ప్రజల దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడంతో అవసరమైే నిధులు విరివిగా మంజూరువుతున్నాయి. దీంతో మండల పరిధిలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్య పరిష్కారం అయ్యాయి. మరికొన్ని పనులకు సంబంధించి అనుమతులు రావాల్సి ఉంది. గతంలో ఎన్నికల ముందు మాత్రమే కనిపించే వారు ప్రజాప్రతినిధులు. అయితే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రజాప్రతినిధులు నిత్యం ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తుడటంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే పలు గ్రామాల్లో తాగు నీటి సమస్యను పరిష్కరించాల్సిందిగా ఫిర్యాదులు అందాయి. ఈ మేరకు రూ.300 కోట్లతో చేపట్టనున్న వాటర్ గ్రిడ్ పనుల ద్వారా త్వరలోనే నీటి సమస్య పూర్తి స్థాయిలో పరిష్కారం కానుంది.

సమస్యలు పరిష్కరిస్తున్నాం



గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజలు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రస్తావించారు. దీంతో స్పందించిన ప్రజా ప్రతినిధులు, అధికారులు సమస్యల పరిష్కారానికి ప్రతిపాదనలు పంపారు. నిధులు మంజూరు కావడంతో రామకృష్ణాపురం గ్రామంలో రూ. 16 లక్షలతో సీసీ రోడ్లు ఏర్పాటయ్యాయి. ప్రత్యేకించి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సహకారంతో ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతున్నాం.

– పద్మావతి, సర్పంచ్, రామకృష్ణాపురం

రూ. 10 లక్షలతో డ్రైనేజీ కాలువలు నిర్మించాం



గ్రామంలో నెలకొన్న సమస్యలను గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల ద్వారా తెలుసుకున్నాం. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సహకారంతో ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతున్నాం. ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో రూ.10 లక్షలతో రెండు ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువలు నిర్మించాం. అదేవిధంగా మాదినేనిదొడ్డిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం.

– రంగమ్మ, సర్పంచ్, పోతుదొడ్డి



కలచట్లలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న మంత్రి బుగ్గన(ఫైల్)

గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల్లో కొన్ని...

1. రామకృష్ణాపురంలో గౌరీ ఇంటి నుంచి బల్డింగ్స్ వరకు– రూ.8 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం
2. రామకృష్ణాపురంలో రామాలయం నుంచి రామాంజనేయులు ఇంటి వరకు రూ. 8 లక్షలతో సీసీ రోడ్డు
3. హుసేనాపురంలో పశువైద్యశాల నుంచి గంగిరెడ్డి ఇంటి వరకు–రూ. 5 లక్షలతో సీసీ రోడ్డు
4. గుడిపాడులో సచివాలయం నుంచి సుంకులమ్మ గుడి వరకు–రూ.2.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం
5. గుడిపాడులో పుల్లారెడ్డి ఇంటి నుంచి మెయిన్ రోడ్డు వరకు –రూ. 2.5 లక్షలతో సీసీ రోడ్డు

డ్రైనేజీ కాలువలు

1. ప్యాపిలి ఎస్సీ కాలనీలో రూ. 10 లక్షలతో డ్రైనేజీ కాల్వలు
2. గుడిపాడులో రోడ్డు నుంచి వంక వరకు రూ. 5 లక్షలు వెచ్చించి కాల్వలు
3. కొమ్మేమర్రి మస్తానయ్య ఇంటి నుంచి సుంకులమ్మ రోడ్డు వరకు–రూ. 2లక్షలతో డ్రైనేజీ కాల్వల ఏర్పాటు
4. పోతుదొడ్డిలో హైవే పక్కన రూ. 5 లక్షలతో డ్రైనేజీ కాల్వల నిర్మాణం
5. పోతుదొడ్డిలో అంజనేయస్వామి గుడి వద్ద రూ.5 లక్షలతో డ్రైనేజీ కాల్వలు
6. గుడిపాడు ఓహెచ్ఎస్సార్ నుంచి గ్రామ పంచాయతీ వరకు రూ. లక్ష వెచ్చించి పైప్‌లైన్ నిర్మాణం

క్లుప్తంగా

పది పరీక్షా కేంద్రం తనిఖీ



పరీక్షా కేంద్ర ఆవరణలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ వెంకటరెడ్డి

కోవెలకుంట్ల: పట్టణంలోని పది పరీక్షా కేంద్రాలను గురువారం ఆర్డీఓ వెంకటరెడ్డి తనిఖీ చేశారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. వేసవి నేపథ్యంలో విద్యార్థులకు తాగునీరు, పరీక్ష కేంద్రాల్లో వసతులు, కేంద్రాల ఆవరణాల్లోని వైద్య శిబిరాల ఏర్పాటుపై ఆరా తీశారు. ఆయన వెంట తహసీల్దార్ పుష్పకుమారి, డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్ ఉన్నారు.

ఉపాధి పనులు కల్పించండి



మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ

బేతంచెర్ల: గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన కూలీలందరికీ ఉపాధి పనులు కల్పించాలని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, ఎంపీడీఓ వెంగన్న అన్నారు. వేసవి నేపథ్యంలో ప్రభుత్వం కూలీలకు మంజూరు చేసిన 120 టార్పలీన్ పట్టాలు, 20 మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఫీల్డ్ అసిస్టెంట్స్‌కు వారు అందజేశారు. వారు మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్నందున కూలీలు ఉదయం తొందరగా వచ్చి పనులు ముంగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఓశేషన్న, గోరుమానుకొండ సర్పంచ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి జగనన్న విద్యా కానుక కిట్



విద్యాదీవెన కిట్లు భద్ర పరచిన స్టోర్‌రూమ్‌ను పరిశీలిస్తున్న శ్రీనివాసరావు

డోన్ టౌన్: ప్రభుత్వ పాఠశాల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన జగనన్న విద్యా కానుక కిట్లను అందిస్తామని ఏపీ సమగ్ర శిక్ష రాష్ట్ర పరిశీలకుడు శ్రీనివాసరావు తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యా కానుక కిట్లను భద్ర పరచిన స్టోర్‌రూంను ఆయన తనిఖీ చేసారు. ఎంఈఓ ప్రభాకర్‌తో మాట్లాడి విద్యార్థుల సంఖ్య, భద్ర పరచిన విద్యా కానుక కిట్ల సంఖ్యపై ఆరా తీశారు.

మట్టి నమూనా సేకరణపై అవగాహన



తిమ్మాపురంలో మట్టినమూనా సేకరణపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బనగానపల్లె: మండలంలోని తిమ్మాపురం గ్రామంలో గురువారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో భూసార పరీక్ష వారోత్సవాల్లో భాగంగా మట్టినమూనా సేకరణపై అవగాహన కార్యక్రమం జరిగింది. మండలంలోని అన్ని ఆర్‌బీకే కేంద్రాల ఇన్‌చార్జ్‌లు, ఎంపీఈఓలతోపాటు రైతులు పాల్గొన్నారు. ఏఓ సుబ్బారెడ్డి భూసార పరీక్షల లాభాలను వివ రించారు. నేటి నుంచి ప్రతి ఆర్‌బీకే పరిధిలో 20 మట్టి నమూనాలు సేకరించి నంద్యాలలోని పరీక్ష కేంద్రానికి పంపడం జరుగుతుందన్నారు.

వసతి గృహాల్లో మెనూ పాటించాలి



రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీఓ వెంకటరెడ్డి

బనగానపల్లెరూరల్: వసతి గృహాల్లోని విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని ఆర్డీఓ వెంకటరెడ్డి సూచించారు. గురువారం మండలంలోని ఇల్లూరు కొత్తపేటలోని బీసీ బాలుర వసతి గృహాన్ని ఆర్డీఓ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో వసతులు, భోజనం వడ్డిస్తున్న తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రికార్డులు తనిఖీ చేశారు. కార్యక్రమంలో వార్డెన్ మునిరాజు, వీఆర్ఓ అబ్దుల్‌తదితర సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

కోవెలకుంట్ల: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో నివాసం ఉంటున్న ఓ వ్యక్తి అదృశ్యమైనట్లు ఎస్ఐ మౌలానీ తెలిపారు. గురువారం రాత్రి ఎస్ఐ అందించిన సమాచారం మేరకు.. చాకలి వీధికి చెందిన శేఖర్ రెండు రోజుల నుంచి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల ఇళ్ల వద్ద విచారించినా ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో అదృశ్యమైన వ్యక్తి భార్య మాధవి పోలీసులను ఆశ్రయించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

నేడు మంత్రి బుగ్గన రాక

ప్యాపిలి: ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి శుక్రవారం ప్యాపిలి మండలం హుసేనాపురం, రాచర్ల గ్రామాల్లో పర్యటించనున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు హుసేనాపురం వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల భవన నిర్మాణ పనులను మంత్రి పరిశీలిస్తారన్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో మంత్రి సమీక్ష నిర్వహిస్తారు. సాయంత్రం రాచర్ల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి పాల్గొనడంతోపాటు కంబగిరి స్వామి ఆలయం వరకు నిర్మించిన రోడ్డును ప్రారంభిస్తారని తెలిపారు.

దరఖాస్తుల వెల్లువ

బనగానపల్లెరూరల్: తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా అమలు చేస్తున్న మిషన్‌వాత్సల్య పథకానికి దరఖాస్తుల వెల్లువెత్తుతున్నాయి. గురువారం నాటికి బనగానపల్లె ఐసీడీఎస్ ప్రాజెక్టుకు సుమారు 190 వరకు దరఖాస్తులు వచ్చిన్నట్లు సీడీపీఓ ఉమామహేశ్వరమ్మ తెలిపారు. ఈ నెల 15వ తేది వరకు సమయం ఉందని, అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. గడువు పెంచినట్లు ఇంత వరకు ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి సమాచారం లేదని సీడీపీఓ తెలిపారు.

16న నవోదయ మోడల్ పరీక్ష

డోన్ టౌన్: జవహర్ నవోదయ గురుకుల పాఠశాల్లో ప్రవేశాలకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఎంట్రెన్స్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఈ నెల 16తేదీన ఆదివారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ డోన్ ప్రఖండ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని పాతపేటలో ఉన్న శ్రీసరస్వతి శిశుమందిర్‌లో ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరచిన ముగ్గురు విద్యార్థులకు రూ.1500, రూ.1000, రూ.700 చొప్పున పోత్రాహక బహుమతులు అందజేస్తామన్నారు.

డోన్ మండలానికి ఐదుగురు 1998 డీఎస్సీ అభ్యర్థులు

డోన్ టౌన్: ఎట్టకేలకు 1998 క్వాలీఫైడ్ డీఎస్సీ అభ్యర్థులు నియాకం జరిగింది. రెండు రోజుల క్రితం కర్నూలులో జిల్లా విద్యాధికారి రంగారెడ్డి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించి మినిమం టైం స్కేల్ కింద 1998 అభ్యర్థులను ప్రభుత్వ టీచర్లుగా ఎంపిక చేశారు. ఈ మేరకు డోన్ మండలానికి మొత్తం ఐదుగురు ఉపాధ్యాయులను కేటాయించారు. గురువారం స్థానిక ఎంఈఓ కార్యాలయంలో జాయినింగ్ రిపోర్టులను ఉపాధ్యాయులు ఎంఈఓ ప్రభాకర్‌కు అందజేశారు. కొండపేటలోని ఎంపీపీ స్కూల్‌కు సూర్యానారాయణ, చనుగోండ్ల, ధర్మారం గ్రామాల్లోని ఎంపీయూపీ స్కూల్‌కు నాగరాజు, ఏపీఎస్ కృష్ణమోహన్, దేవరబండ ఎంపీపీ స్కూల్‌కు చంద్రశేఖర్‌రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు అందజేసినట్లు ఎంఈఓ తెలిపారు.

మొక్కజొన్న పంట అగ్నికి ఆహుతి

బనగానపల్లెరూరల్: మండలంలోని రామతీర్థం గ్రామ సమీపంలో కాందికాయపల్లె గ్రామానికి చెందిన రైతు పి.కృష్ణన్న సాగు చేసిన రెండెకరాల మొక్కజొన్న పంట గురువారం ఆగ్నికి ఆహుతి అయ్యింది. దాదాపు రూ.4 లక్షలు నష్టం వాటిల్లిందని బాధిత రైతు ఆందోళన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న బనగానపల్లె అగ్నిమాపక సిబ్బంది వెంటనే వెళ్లి మంటలు ఇతర పొలాలకు వ్యాపించకుండా ఆర్పివేశారు. ఎవరైనా బీడి, సిగరెట్ తాగి పారేయడంతో మంటలు వ్యాపించాయా, లేక కావాలనే నిప్పంటించారా అనే విషయాలు తెలియాల్సి ఉంది. నందివర్గం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు



సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని, పరిశీలకులు అప్జల్‌ఖాన్



సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని, నాయకులు

- ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు
- మహిళా సంక్షేమానికి పెద్దపీట
- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, నియోజకవర్గ అబ్జర్వర్ అప్జల్‌ఖాన్

కోవెలకుంట్ల: వైఎస్సార్‌సీపీ ప్రతిష్టాత్మకంగా అమ లు చేస్తున్న అమ్మఒడి, వైఎస్సార్ పింఛన్ కానుక, వైఎస్సార్‌చేయూత, ఆసరా, జగనన్న విద్యా, వసతిదీవెనలు తదితర పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. కోవెలకుంట్ల పట్టణంలోని రెండవ గ్రామ సచివాలయ పరిధిలో గురువారం రెండవరోజు గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యేతోపాటు నియోజకవర్గ పరిశీలకులు అప్జల్‌ఖాన్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి, డాక్టర్ల విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రామిరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్రనాథరెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు షాజహాన్, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మెట్ల సరళ, ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, న్యాయ విభాగ జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి తదితర నాయకులు, అధికారులు కాలనీల్లో విస్తృతంగా పర్యటించారు. దాదాపు 570 ఇళ్లను సందర్శించారు. ప్రతి గడపకు వెళ్లి మూడుసంవత్సరాల పది నెలల కాలంలో వారికి అందిన సంక్షేమ పథకాలను తెలియజేస్తూ, ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలు వింటూ వాటి పరిష్కారానికి హామీ ఇస్తూ భరోసా కల్పించారు. అనంతరం ఆయా కుటుంబాలకు ప్రభు త్వం నుంచి వర్తించిన సంక్షేమ పథకాల వివరాల బుక్‌లెట్‌లను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు లోకేశ్వరరెడ్డి, డీవీ శేషిరెడ్డి, రామసుబ్బారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, బాలమద్దిలేటి, ఎంపీడీఓ మహబూబ్‌దౌలా, తహసీల్దార్ పుష్పకుమారి, వైఎస్సార్ క్రాంతి పథకం ఏపీఎం గురుస్వామి, ఏఓ నిరంజన్, ట్రాన్స్‌కో ఏఈ రామసుబ్రహ్మణ్యం, ఈఓపీఆర్డీ రాధిక, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు ఎల్ఐసీ రామసుబ్బారెడ్డి, అమడాల శంకరయ్య, భాస్కర్‌రెడ్డి, చిక్కేపల్లి రామకృష్ణారెడ్డి, ప్రసాదరెడ్డి, తోట నాగేశ్వరరెడ్డి, సంఘం సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్వరెడ్డి, సహదేవరెడ్డి, శ్రీనివాసనాయక్, హరినాథరెడ్డి, గజ్జెలరెడ్డి, గడ్డం వరప్రసాదరెడ్డి, గువ్వల రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యం జగనన్నతో సాధ్యం

గ్రామ సచివాలయ, వలంటీర్‌వ్యవస్థ ద్వారా గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డితో సాధ్యమైందని ఎమ్మెల్యే కాట సాని రామిరెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు అప్జల్‌ఖాన్ చెప్పారు. కులమతాలు, పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచారన్నారు. మహిళా అభివృద్ధికి అనేక పథకాలు ప్రవేశపెట్టి వారి సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలపట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, గడప గడపలో లభిస్తున్న ఆప్యాయతనే ఇందుకు నిదర్శనమన్నారు. 2014 ఎన్నికల్లో అధికారం కోసం హామీలిచ్చి వాటిలో ఏ ఒక్కటి నెరవేర్చని పచ్చి మోసగాడు చంద్రబాబు అని మండిపడ్డారు. రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణాలు మాఫీ, రూ. 2కే 20 లీటర్ల తాగునీరు, నిరుద్యోగులకు ఉద్యోగాలని, లేనోళ్లకు నిరుద్యోగ భృతి, విద్యార్థులకు కంప్యూటర్లని 600కు పైగా హామీలిచ్చి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్నికలు దగ్గర పడుతుండటంతో మోసగాళ్లు మళ్లీ గ్రామాల్లోని వస్తున్నారని, వారి మాయమాటలు న మ్మకుండా వచ్చే ఎన్నికల్లో టీడీపీకి మరోసారి గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఏక్‌కమాన్ మసీద్‌లో ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందు వడ్డిస్తున్న కాటసాని ఓబులరెడ్డి

బనగానపల్లెరూరల్: స్థానిక కొండపేట ఏక్‌కమాన్ మసీద్‌లో గురువారం పట్టణానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు సూర కిశోర్ కుమార్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కుమారుడు కాటసాని ఓబుల రెడ్డి హాజరయ్యారు. ముందుగా ఉపవాసదీక్ష విరమించిన ముస్లిం సోదరులకు ఆల్పాహారం అందించారు. ప్రత్యేక నమాజ్ అనంతరం ముస్లిం సోదరులకు కాటసాని ఓబులరెడ్డి స్వయంగా ఇఫ్తార్ విందు వడ్డించారు. కార్యక్రమంలో మసీద్ కమిటీ పెద్దలు కరణంమొహిద్దీన్, ఖాజాఫరీద్, ఇస్మాయి, హబీబ్‌బాషా, వైఎస్సార్‌సీపీ నాయకుల డాక్టర్ మహమ్మద్‌హుస్సేన్, అత్తార్ జాహెద్, అఖిల్, మహబూబ్‌వలి, మాజీ ఎంపీటీసీ సభ్యులు అబ్దుల్‌ఫైజ్, సుదర్శన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.

యువత సాంకేతిక రంగాల్లో రాణించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి

బేతంచెర్ల: మారుతున్న కాలనుగుణంగా యువత సాంకేతిక రంగాల్లో రాణించి కుటుంబాలకు అండగా నిలవాలని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, వైఎస్సార్ నాయకులు బాబుల్ రెడ్డి అన్నారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చొరవతో స్థానిక శేషారెడ్డి ఉన్నత పాఠశాల్లో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ ఆధ్వర్యంలో డ్రోన్ పైలెట్ శిక్షణ నిర్వహిస్తున్నారు. డ్రోన్ పైలెట్ శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సెంచురీయన్ యూనివర్సిటీ గ్రామ తరంగ్ ఇన్‌క్లూజన్ డెవలెప్‌మెంట్ సర్వీస్ లిమిటెడ్ ప్రాజెక్టు మేనేజర్ కిరణ్ కుమార్, ఏపీ డ్రోన్ ట్రైనింగ్ నిర్వాహకుడు సుశీల్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం క్యాంపస్ సెలక్షన్లు నిర్వహించారు. ఎంపీపీ, నగర పంచాయతీ చైర్మన్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతి, యువకులకు ప్రైవేటు రంగంలో కూడ ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మంత్రి బుగ్గన ప్రత్యేక చొరవ తీసుకొని డ్రోన్ పైలెట్ శిక్షణ ను ఏర్పాటు చేయించారన్నారు. డ్రోన్ పైలైట్ శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులు ఎక్కడికి వెళ్లినా ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. 46 మందిలో 32 మంది ఉద్యోగాలకు ఎంపికైె నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ డీఎస్‌డీఓ ప్రతాప్ రెడ్డి, డ్రోన్ ట్రైనర్లు దస్తగిరి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు తప్పనిసరి



క్షేత్రస్థాయిలో భూసార పరీక్షలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కోవెలకుంట్ల: ప్రతి ఏటా ఒకే రకమైన పంటను సాగు చేసి నష్టపోకుండా భూసార పరీక్షల ఆధారంగా పంటలు వేసుకోవాలని ఏఓ నిరంజన్ సూచించారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో గురువారం మండలంలోని రైతు భరోసా కేంద్రాల్లో పనిచేస్తున్న వ్యవసాయశాఖ అసిస్టెంట్లకు భూసార పరీక్షలపై ఒక రోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ నెల నుంచి ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న దృష్ట్యా ఆయా గ్రామాల రైతులకు భూసార పరీక్షలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఒక్కో ఆర్‌బీకే పరిధిలో 20 మంది రైతుల పొలాల నుంచి 20 మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షా కేంద్రానికి పంపాలని పేర్కొన్నారు. అనంతరం సాదరదిన్నె పొలంలో భూసార పరీక్షల నిమిత్తం మట్టి నమూనాలు సేకరించారు.

నేటి నుంచి అల్లా బకాష్ వలీ ఉరుసు

బేతంచెర్ల: పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలో వెలసిన అల్లా బకాష్ వలీ ఉరుసు ఉత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభం అవుతాయని దర్గా నిర్వాహకులు లింగమూర్తి, రాజ, ఖాజా హుసేన్ గురువారం తెలిపారు. ఉరుసు ఉత్సవాలను పురస్కరించుకొని దర్గాను, రంగులతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. 14న శుక్రవారం రాత్రి గంధం, 15వ తేదీ శనివారం ఉరుసు నిర్వహిస్తున్నామన్నారు. ఉరుసు సందర్భంగా మండలస్థాయి వాలీబాల్ పోటీలు, ఇసుక సంచి, గుండు, సందరాళ్ల పందెం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కోవెలకుంట్ల: వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్ఐ మౌలానీ సూచించారు. గురువారం పట్టణంలో వాహనాల తనిఖీ నిర్వహించి రికార్డులు లేని వాహనచోదకులకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ద్విచక్ర వాహన చోదకు లు ఆర్సీ, లైసెన్స్ కలిగి ఉండాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు.

సచివాలయాల తనిఖీ

సంజామల(కోవెలకుంట్ల): సంజామల మండలంలోని కమలపురి, ముదిగేడు సచివాలయాలను గురువారం ఎంపీడీఓ నాగకుమార్ తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ పరిపాలనను గ్రామస్థాయిలో వికేంద్రీకరణ చేస్తూ ప్రభుత్వం సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను తీసుకొచ్చిందన్నారు. ప్రజలకు అన్ని రకాల ప్రభుత్వ సేవలను త్వరితగతిన అందించాలని సూచించారు.

కార్మికుడికి గాయాలు

బేతంచెర్ల: మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ సమీపాన రైల్వే విద్యుత్ లైన్ పనులు చేస్తున్న ఉత్తర ప్రదేశ్‌కు చెందిన సంతోష్ రాజ్ పుత్ అనే కంట్రాక్ట్ కార్మికుడు విద్యుత్‌షాక్‌కు గురయ్యాడు. దాదాపు ఎనిమిది అడుగులపై నుంచి కిందపడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడిని శేషారెడ్డి సీహెసీకి తరలించగా డాక్టర్లు చరణ్ రాజ్, శ్రీనివాసులు వైద్య పరీక్షలు నిర్వహించారు. చెవిలో రక్తం వస్తుండడంతో మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో కర్నూలుకు తరలించారు.

ల్యాండ్ కన్వర్షన్ తప్పనిసరి

- ఆర్డీఓ వెంకటరెడ్డి



ల్యాండ్ కన్వర్షన్ భూములను పరిశీలిస్తున్న ఆర్‌డీఓ

కోవెలకుంట్ల: వ్యవసాయ భూములను వ్యవసాయేతర(ల్యాండ్‌కన్వర్షన్) భూములుగా మార్చుకుని లేఔట్లు వేయాలని ఆర్డీఓ వెంకటరెడ్డి సూచించారు. కోవెలకుంట్ల పట్టణానికి చెందిన కొందరు వ్యక్తులు ల్యాండ్ కన్వర్షన్‌కు దరఖాస్తు చేసుకోగా గురువారం ఆ భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా లేఔట్లు వేసుకోవాలని పేర్కొన్నారు. వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చుకోవడమే కాకుండా గ్రామ పంచాయతీ అనుమతి తీసుకోవడంతోపాటు లౌఔట్‌లో కమ్యూనిటీ పర్పస్‌కు స్థలాన్ని కేటాయించాలని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా లేఔట్లు వేస్తే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆర్‌డీఓ వెంట తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్ ఉన్నారు.

సమస్యలకు సత్వర పరిష్కారం



అధికారులతో సమావేశమైన ఎస్ఈ ఉమాపతి

డోన్ టౌన్: విద్యుత్ వినియోగదారుల సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి పరిష్కార మార్గాలు చూడాలని ఉమ్మడి కర్నూలు జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ ఉమాపతి సూచించారు. గురువారం డోన్‌కు వచ్చిన ఎస్ఈ స్థానిక కార్యాలయంలో డివిజన్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. ప్రజలకు అధికారులు ఎల్లవేళలా అందుబాటు ఉంటూ నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలన్నారు. వంద శాతం బిల్లులను వసూలు చేయాలని, మొండి బకాయిలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. రైతులకు అందించే వ్యవసాయ విద్యుత్ 9గంటల సరఫరాలో ఏలాంటి అంతరాయం లేకుండ చూడాలన్నారు. సమావేశంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ రాఘవులు, ఈఈ ప్రసాద్‌రెడ్డి, డీఈఈలు రమణ రావు, మధుసూదనరెడ్డి, రామసుబ్బారెడ్డి ఏఈలు నాగేశ్వరరెడ్డి, వినయ్‌కుమార్, మద్దిలేటి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

16న ఎమ్మెల్యే కాటసాని ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందుకు ముస్లిం పెద్దలను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె: పట్టణంలోని 27 మసీదుల వద్ద ఈ నెల 16వ తేదీన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ మేరకు గురువారం ఆయా మసీదుల వద్దకు ఎమ్మెల్యే కాటసాని స్వయగా వెళ్లి ముస్లిం పెద్దలను ఇఫ్తార్ విందుకు ఆహ్వానం పలికారు. ప్రతి ముస్లిం విదుకు హాజరయ్యేలా చూడాలని మసీదు పెద్దలకు ఎమ్మెల్యే విన్నవించారు. పవిత్ర ఉపవాసల మాసం రంజాన్ సందర్భంగా ప్రతియేటా ఎమ్మెల్యే కాటసాని ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. ఉపవాసదీక్షలు చేపడుతున్న ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇవ్వడం అనవాయితీగా చేపడుతున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ మహమ్మద్‌హుస్సేన్, అత్తార్ జాహెద్‌హుస్సేన్, మహబూబ్‌వలి, రహీమాన్ తదితరులు పాల్గొన్నారు.